


## తెలుగువారికి పుష్ప2..

# పేరు తేవాలి

### అప్పటికే బాహుబలి, ఆర్ఆర్ఆర్ ద్వారా ఖ్యాతి.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప 2 చిత్రం డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ప్రమోషన్లలో భాగంగా సోమవారం హైదరాబాద్ లో పుష్ప గాడి వైల్డ్ ఫైర్ జాతర ఈవెంట్ నిర్వహించారు. యుసూఫ్ గూడలోని పోలీస్ గ్రౌండ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరయ్యారు. ఈ సినిమా గురించి మాట్లాడారు. వారి మాటల్లోనే..

బాహుబలి, ఆర్ఆర్ఆర్ తెలుగు వారికి పేరు తెచ్చాయి. ముచ్చటగా మూడోసారి పుష్ప2తో పేరు తేవాలి. అందకే ఈ సినిమా బాడా ఆడాలని కోరుకుంటున్నా. 12 వేలస్క్రీన్ లు, 80 దేశాల్లో పుష్ప 2 వస్తోంది. చాలా గర్వంగా ఉంది. అదే పుష్ప ది రూల్. ఇంతకంటే ఇంకేం కావాలి. నా ఆర్మీకి ధన్య వాదాలు నా కష్టం అభిమానులకు అంకితం.

## ఇంకొక సినిమాకు అవకాశం ?

**హీరోయిన్ రష్మిక మందన్న**

“అందరూ బాగున్నారా? మేము దేశం వ్యాప్తంగా ఈ సినిమా ప్రమోట్ చేయడానికి తిరిగాం. కానీ నేను ఎక్కడ ఎక్కువగా మాట్లా డలేదు. ఈరోజు కొంచెం టైం తీసుకుని అయినా మాట్లాడుతాను. పుష్ప 1 చేస్తు న్నప్పుడే పుష్ప 2లో ఇంతకంటే బాగా చేయా లనుకున్నాను. సుకుమార్ దర్శకత్వంలో ఇంకొక సినిమాకు అవకాశం వస్తుందని ఆశి స్తున్నాను.

## ఆ ఎపిసోడ్ తోనే అర్థమైంది

**దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి**



పుష్ప 1 సమయంలో బన్నీతో నార్త్ ఇండియాని వదలకు. అక్కడ నీకోసం ఎంతోమంది అభిమానులు ఉన్నారు ఇప్పుడు మూడు సంవ త్సరాల తర్వాత పుష్ప 2 సినిమా ప్రపంచవ్యాప్తంగా ఎటువంటి ప్రమోషన్స్ అవసరం లేనంతగా క్రేజ్ ఉంది. సాధారణంగా ఏ సినిమా ఈవెంట్కైనా వెళ్ళి నప్పుడు ఆ సినిమాకు ఉప యోగపడేలా ఏదైనా మాట్లా డుతాము, కానీ ఈ సినిమాకు అటువంటి అవసరం లేదు. కాబట్టి సరదాగా మీతో ఒక విషయాన్ని పంచుకోవాలనుకుంటున్నాను. సుమారు రెండు మూడు నెలల క్రితం రామోజీ ఫిలిం సిటీలో పుష్ప షూటింగ్ జరు గుతుండగా అక్కడికి వెళ్లాను. సుకుమార్ నాకు సినిమాలో ఒక సీన్ చూపించడం జరిగింది. ఆ సీన్ పుష్ప రాజ్ ఇంట్రడక్షన్ సీన్. అది చూస్తేనే నాకు అర్థం అయిపోయింది సినిమా ఎలా ఉండ బోతుంది అనేది. వెంటనే దేవి శ్రీ ప్రసాద్ నుండి ఎంత మ్యూజిక్ చేయించుకోగలరు అంత చేయించుకోండి అని అన్నాను.

## మా ఇద్దరి మధ్య అంత బాండింగ్

**హీరోయిన్ శ్రీలీల**



నాకు ఈ రోజు ఇక్కడ నిలబడి మాట్లాడటం ఎంత సంతోషకరంగా ఉంది. పుష్ప సినిమాలో నాకు అవకాశం ఇచ్చి నందుకు చిత్ర బృందానికి నా ధన్యవాదాలు. సాధారణంగా ఒక సినిమాలో ఇద్దరు హీరోలు పనిచేస్తుంటే అందరూ వారిద్దరూ అతలాకుతలం అయిపో తారనుకుంటారు. కానీ రష్మిక, నన్ను చూసి మిగతా వారంతా సెట్స్ లో అతలాకుతలం అయిపోయారు. మా ఇద్దరి మధ్య అంత మంచి బాండింగ్ ఉండటం సంతోషకరం.

## నీ కోసం ఏమైనా చేసేయొచ్చు

**డైరెక్టర్ సుకుమార్**



నీ మీద ప్రేమతోనే ఈ సినిమా నేను తీశాను. నీతో ఈ సినిమా గురించి మాట్లాడినప్పుడు నా దగ్గర పూర్తి కథ లేదు. నువ్వు నన్ను నమ్మి నాతో ప్రయాణం చేసి నందుకు నీకోసం నేను ఏమైనా చేసేయొచ్చు అనిపించింది. మిగతావారు అంతా చెప్పినట్లు బన్నీ సెట్స్ లో అందర్నీ కలిపి ఒక స్థాయిలోకి తీసుకుని వెళ్లి కూర్చోబెడతాడు. దానితో అందరికీ అదే స్థాయిలో పనిచేయాలని అని పిస్తుంది.